తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కామారెడ్డి, అక్టోబర్ 26 : పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ మాట్లాడుతూ.. మూడేండ్లుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదన్నారు. రీయింబర్స్‌మెంట్ రాక కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ జనార్దన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, సమీర్, నితిన్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయకుంటే ఆందోళన తప్పదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భిక్కనూరు, అక్టోబర్ 26 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రారంభించాలని, లేదంటే ఆందోళన చేపడుతామని బీఆర్ఎస్ భిక్కనూరు మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి శ్రీనివాస్ హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రాలు ప్రారంభించి పది రోజులవుతున్నా.. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, విండో చైర్మన్లు వెంకట్ రెడ్డి, భూంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి, నర్సారెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, అక్టోబర్ 26 : కామారెడ్డి పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కామారెడ్డి బ్యాడ్మింటన్ అకాడమీలో పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. పోటీల్లో మొత్తం 52 టీములు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

నాటుకోళ్ల పెంపకం లాభదాయకం

రాజంపేట్, అక్టోబర్ 26 : నాటుకోళ్ల పెంపకం ఎంతో లాభదాయకమని డీపీఎం వకుళ అన్నారు. మండలంలోని ఆర్గొండ గ్రామంలో పెరటికోళ్ల పెంపకం మదర్ యూనిట్ నాటు కోళ్లను శనివారం పరిశీలించారు. వ్యవసాయంతోపాటు కోళ్లను పెంచడం లాభదాయకంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రాజేందర్, సాయిలు, సీసీ సాయిలు, రైతులు నరేశ్, సిద్ధూ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మద్నూర్, అక్టోబర్ 26: మండలకేంద్రంలోని వైద్యవిధానపరిషత్ దవాఖానను కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ శనివారం తనిఖీ చేశారు. వార్డుల్లో తిరగుతూ రోగులతో మాట్లాడారు. దవాఖానకు వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించాలని, రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ఆనంద్‌జాదవ్‌కు సూచించారు. హాజరు పట్టికను పరిశీలించారు. ఫార్మసి గదిలోని మందులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంతకుముందు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీచేశారు. అనంతరం అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద చెక్‌పోస్టును సందర్శించి, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చూడాలని, వాహనాలను తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తహసీల్దార్ ముజీబ్, వ్యవసాయాధికారి రాజు, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఐటీఐలో అడ్మిషన్ల భర్తీకి సహకరించాలి

బిచ్కుంద, అక్టోబర్ 26 : బిచ్కుంద ప్రభుత్వ ఐటీఐ కాలేజీలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో ఈ ఏడాది ప్రారంభిస్తున్న ఆరు కోర్సుల్లో అడ్మిషన్ల భర్తీకి అన్ని శాఖల అధికారులు సహకరించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. బిచ్కుందలోని ఐటీఐ కాలేజీని ఆయన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి సందర్శించారు. అక్కడికి పలువురు ఎంపీడీవోలు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కొత్త కోర్సులపై నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. ఎస్సెస్సీ పాసై, 40ఏండ్లలోపు ఉన్న నిరుద్యోగ యువత అడ్మిషన్లు తీసుకునేలా చూడాలన్నారు. కొత్త భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. స్టోన్ క్రషర్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గోపాల్‌పల్లి గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీంతో క్రషర్‌ను పరిశీలించాలని మైనింగ్ ఏడీ నగేశ్‌ను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎంపీవో కృష్ణ, గిర్దావర్ రవీంద్రనాథ్, ఐకేపీ ఏపీఎం నాగరాజు, తిరుపతి తదితరులు ఉన్నారు.

మద్నూర్ దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

పేర్లు నమోదు చేసుకోవాలి

కామారెడ్డి, అక్టోబర్ 26 : తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ బిచ్కుంద, కామారెడ్డి జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో ఐటీఐలో ఆరు కొత్త కోర్సులు ప్రారంభించినట్లు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఉన్న అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్‌లో తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ఆరు కోర్సులు మొదటి సంవత్సరంలో మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ 40 సీట్లు ఉన్నాయన్నారు. ఇండస్ట్రీ రోబోటిక్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్‌లో 40, ఆర్టిసన్ యూజ్ ఆఫ్ అడ్వాన్స్ టూల్స్‌లో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. రెండో సంవత్సరంలో బేసిక్ డిజైనర్, వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్)లో 24 సీట్లు, అడ్వాన్స్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్‌లో 24 సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్‌లో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్ కోసం అభ్యర్థులు టీసీ, బోనాఫైడ్, క్యాస్ట్ ఒరిజినల్ సర్టిఫికేట్, నాలుగు జిరాక్స్ కాపీలతో ఈ నెల 30వ తేదీలోగా ప్రభుత్వ ఐటీఐ బిచ్కుందలో హాజరుకావాలని తెలిపారు. అభ్యర్థులు ఎస్సెస్సీపాసై ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9866757695, 9640228856 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాజంపేట్, అక్టోబర్ 26 : మండల కేంద్రలోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఎస్‌జీఎఫ్ (అండర్-17 విభాగం)లో కబడ్డీ, వాలీబాల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఈ నెల 28, 29, 30, కబడ్డీ పోటీలు నవంబర్ 3, 4, 5వ తేదీల్లో గోదావరిఖని పెద్దపల్లి జిల్లాలో నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయుడు బాలయ్యను ఉపాధ్యాయులు భగత్, చక్రపాణి, దయాకర్, ఆంజనేయులు, నారాయణ, ప్రభాకర్, వనిత, నర్సింహారెడ్డి, అనిత, రజిత, నర్సింహులు అభినందించారు.

మహాసభను విజయవంతం చేయాలి

మాచారెడ్డి, అక్టోబర్ 26 : జిల్లా కేంద్రంలోని ఈఎస్ఆర్ గార్డెన్‌లో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బట్ట రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని ఘన్‌పూర్, లచ్చాపేట, చుక్కాపూర్, గజ్యానాయక్‌తండా, మాచారెడ్డి గ్రామాల్లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ రానున్నారని, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

రూ.ఐదు కోట్ల నిధులు మంజూరు

కామారెడ్డి, అక్టోబర్ 26 : కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రూ.15 కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపగా రూ.ఐదు కోట్ల నిధులు మంజూరైనట్లు పంచాయతీ రాజ్‌శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మిగతా నిధులు కూడా మంజూరు చేస్తానని మంత్రి సీతక్క తెలుపడంతో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ముమ్మరంగా వరి కోతలు

నస్రుల్లాబాద్ మండలంలో పంటను కోయిస్తున్న రైతులు

బాన్సువాడ, అక్టోబర్ 26 : బాన్సువాడ డివిజన్‌లోని బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడతోపాటు జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద, పిట్లం, నిజాంసాగర్ మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బాన్సువాడ నియోజక వర్గంలో ఇప్పటికే 50 శాతం మంది రైతులు కోతలు పూర్తి చేశారు. కాంటాలు ప్రారంభం కాకపోవడంతో పచ్చి ధాన్యాన్ని తక్కువ ధరకే విక్రయించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలపై ఆధారపడిన రైతులు ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో నిమగ్నమయ్యారు. కోతలు చివరి దశకు చేరుకోవడంతో కాంటాలు సాగకపోవడం, సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని, కానీ.. ఇప్పటి వరకు బోనస్ మాట దెవుడెరుగు, కాంటాలు పెట్టి వడ్లు కొనేనాథుడు లేడని సర్కార్‌ను రైతులు విమర్శిస్తున్నారు. కేసీఆర్ హయాంలో కాంటాలు ప్రారంభం అయ్యాయంటే వెనువెంటనే ధాన్యం కాంటాలు చేసిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవి. సమయానికి రైతుబంధు వచ్చేది. రైతుబీమా అందేది. కానీ.. ఇప్పటి ప్రభుత్వం కోతలు తప్ప చేతలు లేవని గ్రామాల్లో రైతులు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. వెంటనే కాంటాలు ప్రారంభించి, రైతుల సన్న రకం ధాన్యానికి బోనస్ కాంటాల డబ్బులతోనే వేయాలని రైతులు కోరుతున్నారు.

బీబీపేట్‌లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో శ్రమదానం చేస్తున్న పోలీస్ సిబ్బంది – బీబీపేట్, అక్టోబర్ 26

పొరాకు బయల్దేరిన గిరిజనులు

పోచారం తండా గ్రామం నుంచి పొరాకు వెళ్తున్న గిరిజనులు.

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 26 : మండలంలోని పోచారం తండా గ్రామానికి చెందిన గిరిజన పెద్దలు శనివారం మహారాష్ట్రలోని పొరాకు బయల్దేరి వెళ్లారు. పొరాలోని జగదాంబమాత ఆలయానికి దేశం నలుమూలల నుంచి రోజూ వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారని, సేవాలాల్ మహరాజ్, రాంరావు మహరాజ్‌ను దర్శించుకునేందుకు ప్రతి ఏడాది తండా నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్తుంటామని తెలిపారు. తరలి వెళ్లిన వారిలో తండా పెద్దలు మోహన్ నాయక్, అంబర్‌సింగ్, శ్రీనివాస్, నరేశ్, రవి ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భిక్కనూరు, అక్టోబర్ 26 : పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మల్లయ్య(53) ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 17న తన పొలం వద్ద పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలుపగా అంబులెన్స్‌లో కామారెడ్డి ప్రభుత్వ దవాఖాకు తరలించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీబీపేట ఎంపీవోగా అబ్బాగౌడ్

బీబీపేట్, అక్టోబర్ 26: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీవో కృష్ణ డిప్యూటేషన్‌పై బిచ్కుందకు వెళ్లారు. బిచ్కుంద ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే ఎంపీవో అబ్బాగౌడ్ డిప్యూటేషన్‌పై బీబీపేటకు వచ్చి శనివారం బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో పూర్ణ చంద్రదోయకుమార్ తెలిపారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుతో గిరిజన నాయకులు

లింగంపేట, అక్టోబర్ 26: మండలంలోని ముంబాజీపేట తండా, కొండాపూర్ తండాకు కలిపి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించాలని గిరిజన నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును కలిసి కోరారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఆయనను కలిశారు. రెండు తండాల్లో వరి ఎక్కువగా సాగుచేస్తున్నందున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించాలని కోరారు. తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం లేని కారణంగా తాము పండించిన ధాన్యాన్ని ముంబాజీపేట గ్రామానికి తరలించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు మాట్లాడుతూ.. యాసంగి సీజన్ వరకు తండాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, మథుర గోవింద్, పిల్లి శ్రీను, రవి, కిషన్ తదితరులు ఉన్నారు.

రామారెడ్డిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

మాట్లాడుతున్న డీఆర్డీవో సురేందర్

రామారెడ్డి, అక్టోబర్ 26: రామారెడ్డి రైతువేదికలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదికను శనివారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 2023-24 సంవత్సరానికి మండలంలో చేపట్టిన పనులను ప్రజా వేదికలో వివరించారు. సమావేశానికి డీఆర్డీవో సురేందర్ హాజరయ్యారు. డీఆర్పీలు పది రోజులపాటు గ్రామాల్లో ఉంటూ సామాజిక తనిఖీలు చేపట్టారని తెలిపారు. సరిగా లేని కూలీల విషయంలో, నర్సరీలు, మొక్కలకు సంబంధించి రికవరీ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతిరెడ్డి, తాడ్వాయి ఎంపీవో సవితారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్, ఏపీవో ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టీఏ, ఎఫ్ఏలు, కూలీలు పాల్గొన్నారు.

కొండగొర్రె మాంసం విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు

గాంధారి, అక్టోబర్ 26: కొండ గొర్రె మాంసం విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గాంధారి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హిమచందన శనివారం తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. మండలంలోని రాంపూర్‌గడ్డకు చెందిన హన్మంతు రెండు రోజుల క్రితం ముదెల్లి అటవీప్రాంతంలో కొండ గొర్రెను వేటాడాడు. దాని మాంసాన్ని ముదెల్లిలో ఓ వ్యక్తికి విక్రయించాడు. గ్రామస్తులు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో మాంసాన్ని కొనుగోలు చేసిన వ్యక్తిని విచారించారు. మాంసాన్ని విక్రయించిన హన్మంతుపై కేసు నమోదు చేశామని, అతడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని ఎఫ్ఆర్వో తెలిపారు.

వేధింపుల కేసు నమోదు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 26: మహిళ ఫిర్యాదు మేరకు పలువురిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎర్రమన్నుకుచ్చలో నివసించే శ్యామల భర్త నాలుగు నెలల క్రితం మృతిచెందాడు. అప్పటి నుంచి అత్తామామలు శారద – మోహనాచారి, ఆడపడుచు కళ్యాణి, ఆమె భర్త రాజేశ్, చిన్న అత్తామామలు సుమంగళ – భీష్మాచార్యులు ఆమెను వేధిస్తున్నారు. పలుమార్లు పంచాయితీ పెట్టినా.. వారిలో మార్పు రాలేదు. దీంతో శ్యామల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

లింగంపేట(తాడ్వాయి), అక్టోబర్26: తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామానికి చెందిన బుయ్య భాస్కర్ అదృశ్యమైనట్లు ఎస్సై వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. భాస్కర్ శుక్రవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతడి ఫోన్ స్విచ్ఛాఫ్ రాగా.. కుటుంబీకులు అతడి కోసం గాలించినా.. ఆచూకీ లభించలేదు. దీంతో అతడి భార్య లావణ్య పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నాటు తుపాకీ స్వాధీనం.. వ్యక్తి రిమాండ్

పోలీసులు స్వాధీనం చేసుకున్న తుపాకీ

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 26: అనుమతి లేకుండా నాటు తుపాకీ కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేశ్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. వెల్లుట్లపేట గ్రామానికి చెందిన రాణాప్రతాప్‌సింగ్ వద్ద నాటు తుపాకీ ఉన్నదని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందింది. దీంతో వారు అతడి ఇంట్లో సోదాలు నిర్వహించి నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. తుపాకీని కోతులు, పందులను పారద్రోలడానికి, వేటకు వినియోగిస్తున్నట్లు అతడు వారికి తెలిపాడు. అతడిపై ఎల్లారెడ్డి పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో పోలీసులు అతడిని బాన్సువాడ కోర్టులో హాజరుపర్చగా.. మెజిస్ట్రేట్ రాణాప్రతాప్‌సింగ్‌ను రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్సై మహేశ్

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 26: సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న నలుగురు బాధితులకు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేశ్ శనివారం వాటిని అందజేశారు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ఉప్పరిసాయిలు, షేక్ వాజీద్‌ఖాన్, ఖలీముద్దీన్, అనిల్‌కుమార్ సెల్‌ఫోన్లు పోగా.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు ఫోన్లను రికవరీ చేసి బాధితులకు శనివారం అందజేశారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy agreed to accord Loan to **Sapty Ashok** S/o Sapty Shiva Ram, Aged 34 Yrs, Occ: Business, R/o H.No.2-23/35/34/2, Pochamma Colony, Birkur (V) Birkoor (M), Kamareddy (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Part of Open Plot comprised under Sy No.933 admeasuring North to South 45'-0", East to West 33'-0" equal to 1485 Sq.Fts or say 165 Sq.fts (Out of total extent 500 Sq.Yds) situated near to H.No.8-16/1, Lingampet Village of Lingampet Mandal, Kamareddy District within the limits of Gram Panchayat Lingampet, under the jurisdiction of Regn.Sub Dist Yellareddy and Regn.Dist Nizamabad **Bounded as below. North :** 16' wide road, **South :** G.P Place, **East :** Remaining part of place of S.Venkat **West :** Open Place of K.Krishnamurthy

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణపై అవగాహన

కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రామారెడ్డి, అక్టోబర్ 26: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేసే సిబ్బందికి ధాన్యం కొనుగోళ్లపై అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ సదాశివారెడ్డి అధ్యక్షతన శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా సహకార అధికారి రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై.. కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నదని, సన్న రకం వడ్లలో దొడ్డు రకం వడ్లు కలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారులు ధ్రువీకరించిన వడ్లను తూకం వేసి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. సమావేశంలో మానిటరింగ్ అధికారి సాయిలు, సూపరింటెండెంట్ ప్రశాంత్, సీఈవో భైరయ్య, వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్లు గురజాల నారాయణరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, బత్తుల రాంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి

గాంధారి, అక్టోబర్ 26: ఎరువులు, విత్తన, పురుగు మందుల విక్రయదారులు తమ దుకాణాల్లోని స్టాక్‌ని ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని గాంధారి మండల వ్యవసాయాధికారి రాజలింగం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారులు తమ దుకాణాల్లో అన్ని రకాల రికార్డులను తప్పకుండా మెయింటేన్ చేయాలని, షాపుల్లో ధరల పట్టికను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో వ్యాపారులు బెజుగం సంతోష్, పత్తి శ్రీనివాస్, సుధీర్, కొక్కొండ మహేశ్, బెజుగం శేఖర్, రవీందర్, రాజు, సంజయ్, వెంకటి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జంగమసమాజ్ సర్వసభ్య సమావేశం

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 26: ఎల్లారెడ్డిలో ఆదివారం జంగమసమాజ్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బిందర్ విఠలేశ్వర మందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. పది, ఇంటర్, డిగ్రీలో మండల, జిల్లా, రాష్ట్ర టాపర్లకు, త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు, కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతను సన్మానించనున్నట్లు తెలిపారు. సమావేశానికి జంగమ సమాజ్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ఉత్తర తిరుపతిక్షేత్రం గంగాస్థాన్-II నిజామాబాద్ కళ్యాణ మండపంలో 1) మేనేజర్‌గా Male అర్హత: డిగ్రీ, సాలరీ 15,000/-Month మరియు 2) ఎలక్ట్రిషన్ కంప్లంబర్ (అర్హత: డిప్లమా ఎలక్ట్రిషన్, సాలరీ 14,000/-Month ఆసక్తిగలవారు. ఆధార్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్స్‌తో క్రింది అడ్రసుకి సంప్రదించండి. అనఘా షాపింగ్‌మాల్, ఆర్.పి.రోడ్, నిజామాబాద్.

NTZ-334492

WANTED

★**Supervisors, Sales Exicutives,** Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.

NT-339365-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

PASSPORT LOST

★I, VEERAVALLY HEMANTH KUMAR S/o. VEERAVALLY NAGA SATYANARAYANA R/o. H.No.12-12, Gouds colony, Khanapur Village, Dist. Nizamabad, T.G., I Lost my Original Passport No.K3646922 Date of Issue 18-06-2012 Date of Expiry 17-06-2022 Place of Issue Hyderabad. It was misplaced on 22-10-2024 while the travelling by bike from my house gouds colony to Bypass Road Kanteshwar, Nizamabad. I am unable to trace so can found it please Call: 9866677756

NTZ-334778

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా